# బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు:

ం-ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగేబ్రహ్మానంద్.





**ఆదిలాబాద్, డిసెంబర్ 4(డిడి9వార్త):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం రోజు ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ ని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం జరిగిందని ఇలా చేయడం ప్రజాస్వామ్యవ్యతిరేకం, సిగ్గులేని విషయం అనిబిజెపి పార్టీ విమర్శలు చేసింది. తప్పుడు హామీలతో, సాధ్యం కానీ విదంగా అడ్డమైన మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ ప్రజల అభివృద్ధి పట్టించుకోలేదు. .ఎలాంటి అభివృద్ధి చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు తీరని కష్టం తెచ్చి పెట్టింది తప్ప ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ఆదిలాబాద్ జిల్లా కు ఇచ్చిన హామీలను నెరవేర్చిన పిదప జిల్లా కేంద్రానికి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరలో వైభవంగా దత్తాత్రేయ జయంతి





**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 04,(డీడీ9 వార్త) :** మండల కేంద్రమైన సాలూరలో దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. స్థానిక చెక్ పోస్టు వద్ద ఉన్న దత్తాత్రేయ స్వామి మందిరంలో ఈ వేడుకలను గోసంగి సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, పవిత్ర అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో పాల్గొని భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఉత్సవాల కారణంగా సాలూరలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాదంగా వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ గిరి, వికాస్ గిరి, ఆకాష్ గిరి, రంజిత్ గిరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల భద్రతా చర్యలపై రాష్ట్ర డీజీపీ సమీక్ష







**నిజామాబాద్, డిసెంబర్ 04,(డీడీ9 వార్త) :**
గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల పోలీస్ అధికారులతో గురువారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో విస్తృతంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కామారెడ్డి జిల్లా ఎస్పి ఎం.రాజేష్ చంద్ర పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమీక్ష సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, బైండోవర్ చర్యలు, చెక్‌పోస్టుల ఏర్పాటు, ఎన్ఫోర్స్మెంట్ బృందాల పనితీరు, స్వాధీనం చేసిన వస్తువుల వివరాలు, పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, మొబైల్ టీమ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ తదితర అంశాలను అధికారులకు వివరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల ఏసీపీ అధికారులతో డీజీపీ స్వయంగా మాట్లాడి వారి పరిధిలోని సమస్యలు, సిబ్బంది వినియోగం, ప్రత్యేక భద్రతా ప్రణాళికలపై ప్రత్యక్ష సమాచారాన్ని సేకరించారు. ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించాలి : డీజీపీ ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ ... ఎన్నికల సమయం ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైనదని, స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ప్రతిష్ఠాత్మకంగా ఉండే అవకాశాలు ఉన్నందున ఏ విధమైన భయభ్రాంతులు లేకుండా ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించటం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై సూచనలు జారీ చేశారు. సోషల్ మీడియా పర్యవేక్షణపై కఠిన ఆదేశాలు : సోషల్ మీడియ ౕాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలుపర చాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల రోజు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, అటువంటి ర్యాలీల వల్ల విభేదాలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా నిషేధిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఏ కార్యక్రమానికైనా ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. బైండోవర్ అయిన వ్యక్తులు ఏ నిబంధనను ఉల్లంఘించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించా రు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు డిసిపి బస్వరెడ్డి, కామారెడ్డి అదనపు ఎస్పి నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైత న్య రెడ్డి, నిజామాబాద్%-%ఆర్మూర్%-%బోధన్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, డీఎస్పీలు, నిజామా బాద్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ వీరయ్య, రెండు జిల్లాల సీఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ఆదిలాబాద్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకొంటుంది

**- సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రజా పాలన విజయోత్సవ సభ లో ప్రకటన**



**బోథ్, డిసెంబర్ 4(డిడి9వార్త):**
ఆదిలాబాద్ జిల్లా కు హేయిర్ బస్సు దించి పరిశ్రమలు స్థాపించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకొంటుందని
తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ ప్రియదర్శిని స్టేడియంలో ప్రజా పాలన విజయోత్సవం6 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.ప్రజా ప్రభుత్వం ఆదిలాబాద్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకొని ముందుకు వెళ్తుందని అన్నారు.ఏడాది తిరిగే లోపు ఆదిలాబాద్ లో విమానాశ్రయం పనులు ప్రారంభించనున్నామని హామీ ఇచ్చారు.ప్రజా పాలన విజయోత్సవంలో పాల్గొనే ముందు రూపాయలు 18.7 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన లు చేశారు.గత రెండేళ్లనాడు ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వం సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి కావస్తుందని భావిస్తూ ముందుకు వెళ్తున్నామని ముఖ్య మంత్రి పేర్కొన్నారు.ఒక రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నా, చిన్న వయసులోనే దేవుడు నాకు గొప్ప అవకాశం ఇచ్చారు.ప్రజల దీవెన,దేవుని సంకల్పంతో వెనుక బడిన ప్రాంతాలను రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం ప్రతీ పక్ష ఎమ్మెల్యే లు రాకుండా అడ్డుకున్నవి.ప్రభుత్వం చేసే కార్యక్రమం లకు రానివ్వనులేదు. సచివాలయం కు రాకుండా అడ్డుకొనేవి.ఏ ఆశయం తో సోనియా తెలంగాణ ఇచ్చారో అది నెరవేరలేదని, తెలంగాణ అభివృద్ధికి తెలంగాణ రైజింగ్ ం2047 విజన్ డాక్యుమెంటరితయారు చేశామని అన్నారు.పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈ నెల 8,9 న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నా మని తెలిపారు.పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతచేపట్టిన పిదప ఇంద్రవెల్లి సాక్షిగా గతప్రభుత్వం పై పోరాటం మొదలు పెట్టనానని సీఎం అన్నారు.అధికారం లో కి రాగానే ఇంద్రవెల్లి స్తూపం పర్యాటక ప్రదేశం అభివృద్ధి దస్త్రం మీద సంతకం చేశాను అని అన్నారు. ఆదిలాబాద్ కు సాగు కోసం చేవెళ్ల-ప్రాణహితప్రాజెక్టు వై ఎస్ ఆర్ చేపట్టారు.కెసిఆర్ ప్రాణహితను పక్కన పెట్టి లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి నిర్మించారు.మూడేళ్ళ కే కాళేశ్వరం కూలింది.అక్రమ సొమ్ము దోచికొని ఆ కుటుంబ నేడు సొమ్ము కోసం గొడవలు పడుతున్నారని అన్నారు.అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించి ఆదిలాబాద్ కు నీరు అందిస్తామని తెలిపారు.ఎన్నికలు పూర్తి కాగానే రాష్టంలో నిరుద్యోగులకోసం మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర మంత్రులు వివేక్ వెంకట స్వామి, జూపల్లి కృష్ణరావ్, ముఖ్యులుతదితరులు సభలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 04,(డీడీ9 వార్త) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ నెల 11న జరగనున్న మొదటి విడత పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. నామినేషన్‌లు, ఇతర ఎన్నికల ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా జరిగాయా అనే అంశాన్ని పరిశీలించారు. పోలింగ్ నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని అధికారులు సూచించారు. అవసరమైన బ్యాలెట్ పేపర్లు, మెటీరియల్, సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. సర్వీస్ ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేలా సకాలంలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో ఎం.పీ.డీ.ఓ శంకర్, తహసిల్దార్ దత్తాద్రి, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు.

**బోథ్, డిసెంబర్ 4(డిడి9వార్త )**ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ, బోథ్, బజార్ హత్నూర్, గుడి హత్నూర్, తలమడుగు, సొనాల, నేరడి గొండ, సిరికొండ తదితర మండలం లలోని పలు గ్రామాలలో గురువారం రోజు దత్తజయంతి సందర్భంగా ఆలయాలలో ఘనంగా వేడుకలు జరిపారు.సాయిబాబా, దత్తాత్రేయ, మహాదేవుని ఆలయం, రామాలయం, బ్రహ్మంగారి ఆలయం, శబరి మాత ఆశ్రమంలలో ఉదయం పూటనే భక్తులతో సందడి నెలకొంది.శ్రద్ద భక్తితో పూజలు చేసి దూపదీప నైవేద్యంలు సమర్పించి, టెంకాయలు కొట్టి తీపి లడ్డులు, జిలేబి లు పంచి పెట్టారు. భక్తితో మంగళ హారతి పాటలు పాడి ధ్వజా రోహణ కార్యక్రమంలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు మూల విరాట్టులకు మొక్కులు మొక్కుకొని కట్న కానుకలు సమర్పించుకొన్నారు. ఆలయ పరిసరాల ఎంతో దేదీప్యమానంగా వెలిగి పోయాయి.

# చింతల్ సాంగ్వి పంచాయతీ ఏకగ్రీవం



**బజార్ హత్నూర్, డిసెంబర్ 4(డిడి9వార్త ):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని బజార్ హత్నూర్ మండలపరిధిలో గల చింతల్ సాంగ్వి పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఓటర్లు అందరు చర్చించుకొని కొడప పద్మాలత ను సర్పంచ్గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, తాగునీటి సదుపాయం,పారిశుధ్యం,రోడ్లు బాగుచేయించుట తదితర ప్రభుత్వ పథకంల పట్ల శ్రద్ధ తీసుకొంటానని అన్నారు.

# ఫ్లాష్...ఫ్లాష్..ఫ్లాష్...

**(డిడి9వార్త ) :** బ్రేకింగ్.బిసిలకు అన్ని ప్రధాన పార్టీలు మోసం చేస్తున్నాయని పెట్రోల్ పోసుకొని యువకుని ఆత్మ హత్య ప్రయత్నం.. ప్రాణాల మీదకు తెచ్చుకొని ఆసుపత్రి పాలు. గురువారం రోజు సాయంత్రం సాయి అనే యువకుడు తీన్మార్ మల్లన్నకార్యాలయం కి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని దీనిపై పోరాటం చేయాలని తీన్మార్ మల్లన్న నీ కలిసేందుకు వచ్చానని కార్యాలయ సిబ్బంది తో చెప్పారు.. మల్లన్న కార్యాలయంలో లేరని రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు.. అక్కడి నుండి కిందకి వచ్చిన ఆయన %ు% న్యూస్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నారు.. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ ఇంజన్కు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి ఆ యువకున్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు..ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమ%శీ%గా ఉందనితెలుస్తుంది..విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నహుటాహుటిన వెళ్లి వెంటనే గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాయిని పరామర్శించనున్నారు.

# విచిత్ర హామీ 'నా భార్యను గెలిపిస్తే ఫ్రీగా కటింగ్, షేవింగ్'

**సిద్దిపేట జిల్లా :** దుబ్బాక మం. రఘోత్తంపల్లిలో వార్డు స్థానానికి పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి భర్త విచిత్ర హామీ ఇచ్చారు. 'నా భార్యను వార్డు మెంబర్ గా గెలిపిస్తే నా వార్డు పరిధిలోని పురుషులందరికీ ఐదేళ్లపాటు ఉచితంగా కటింగ్, షేవింగ్ చేస్తా. అలాగే వార్డును అభివృద్ధి చేస్తా' అని చెప్పారు. ఆయన హామీ చుట్టుపక్కల గ్రామాల్లో తెగ వైరల్ అవుతోంది.

